విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

బుధవారం 16 అక్టోబర్ 2024 8 పేజీలు

రెడ్ అలర్ట్

- భారీ వర్షాలతో ముందస్తు చర్యలు
- అధికారులతో సమీక్షించిన మంత్రి
- జిల్లాలో ఆగని వాన
- వాగులు, వంకల్లోకి చేరుతున్న వరదనీరు
- తక్షణ చర్యలపై కలెక్టర్ దృష్టి
- నేడు పాఠశాలలకు సెలవు
- తీర ప్రాంతాల్లో పర్యటన

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ప్రకాశం జిల్లాకు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. తీర ప్రాంతాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షపాతం నమోదైనప్పటికీ మంగళవారం వాయుగుండం ప్రభావం తగ్గింది. అక్కడక్కడ చెదురుమొదురు వర్షం తప్ప భారీ వర్షపాతం నమోదు కాలేదు. దీంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. అయినప్పటికీ నేడు, రేపు తుపాను ప్రభావం వలన జిల్లాకు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అలర్ట్ అయ్యారు. ఇప్పటికే సింగరాయకొండ, టంగుటూరు, నాగులుప్పలపాడు, కొత్తపట్నం, నాగులుప్పలపాడు ఒంగోలు రూరల్‌లో ఏర్పాటు చేసి పునరావాస కేంద్రాలను కొనసాగిస్తున్నారు. నేడు కూడా ప్రభుత్వ పాఠశాలలకు, కాలేజీలకు, అంగన్‌వాడీలకు జిల్లా కలెక్టర్ సెలవు ప్రకటించారు. రెవెన్యూ యంత్రాంగం గ్రామాల్లో తిష్టవేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంకు సమాచారం అందించాలని ఆదేశించారు. మరోపక్క సోమవారం కురిసిన భారీ వర్షానికి దెబ్బతిన్న జొన్న, కంది, మొక్కజొన్న, పొగనార్లు ఇతరత్రా పంటలకు భారీ నష్టం వాటిల్లింది. దానిపై వ్యవసాయదికారులు పంటనష్టంపై అంచనా వేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. గత రెండు రోజులు జిల్లాలో తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల పట్ల జిల్లా యంత్రాంగం చేపడుతున్న చర్యలపై జిల్లాకు చెందిన మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మంగళవారం కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. అధికారులు అలర్ట్‌గా ఉండి ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు వచ్చే వరద వలన వాగులు, వంకలు, కాలువలు తెగే ప్రమాదం ఉన్న నేపథ్యంలో ఇరిగేషన్ అధికారులు దృష్టి పెట్టాలని ఆదేశాలు జారీ చేశారు.

జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఆనం రామ నారాయణరెడ్డి

విశాఖ ఇన్‌చార్జి మంత్రిగా జిల్లాకు చెందిన మంత్రి డోలా

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : రాష్ట్రంలో 26 జిల్లాలకు ఇన్‌చార్జి మంత్రులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిలో భాగంగా ప్రకాశం జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా నెల్లూరు జిల్లాకు చెందిన ఆనం రామ నారాయణరెడ్డి నియమితులయ్యారు. జిల్లాకు చెందిన మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి విశాఖపట్నం జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా నియమించబడ్డారు. దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రాం నారాయణరెడ్డి రాష్ట్రంలో సీనియర్ మంత్రి. నెల్లూరు జిల్లాకు చెందిన ఈయన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా నియమించబడటం పట్ల జిల్లాకు చెందిన తెలుగుదేశం పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆనం రాం నారాయణరెడ్డికి జిల్లా పరిస్థితులపై పూర్తి అవగాహన ఉంది. ముఖ్యంగా జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో నెలకొన్న కరువు పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో తీవ్రంగా ఉన్న తాగునీటి సమస్య, ఫ్లోరైడ్, పరిశ్రమలు, ఇతరత్రా వాటి అవసరాలపై రాంనారాయణరెడ్డికి పూర్తి స్థాయి అవగాహన ఉన్న వ్యక్తి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా నియమితులు కావడం పట్ల తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన మరోమంత్రి గొట్టిపాటి రవికుమార్ తూర్పుగోదావరి జిల్లా, పల్నాడు జిల్లాలకు ఇన్‌చార్జి మంత్రిగా నియమించబడ్డారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాకు ఇద్దరు మంత్రులు రాష్ట్రంలోని పెద్ద జిల్లాలకు ఇన్‌ఛార్జి మంత్రులుగా నియమించబడటం రాజకీయంగా ప్రకాశం జిల్లా పట్ల ముఖ్యమంత్రి సముచిత ప్రాధాన్యత కల్పించారనే టీడీపీ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.

పల్లె ప్రగతికి బాటలు వేస్తాం

మంత్రి గొట్టిపాటి రవికుమార్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'పల్లె పండుగ' వారోత్సవాల్లో భాగంగా రెండవరోజు కొరిశపాడు మండలం పమిడిపాడు గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించదలబెట్టిన పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. వర్షం కురుస్తున్న లెక్క చేయక అభివృద్ధి పనులకు మంత్రి శ్రీకారం చుట్టారు. కొరిశపాడు మండలంలోని అన్ని గ్రామాలకు కలిపి దాదాపుగా రూ.11కోట్ల 80 లక్షల రూపాయలు మంజూరయ్యాయని అన్నారు.

- విశాలాంధ్ర, కొరిశపాడు

- వార్త 2 లో

• కుండపోత వర్షం

- కాలువలను తలపిస్తున్న రోడ్లు
- పొంగుతున్న వాగులు
- నీట మునిగిన పంటపొలాలు
- వర్షం నీటి దిగ్బంధంలో పలు ప్రాంతాల ప్రజలు

- విశాలాంధ్ర బ్యూరో, బాపట్ల :

- వార్త 2 లో

కుండపోత వర్షం

- కాలువలను తలపిస్తున్న రోడ్లు
- పొంగుతున్న వాగులు
- నీట మునిగిన పంటపొలాలు
- వర్షం నీటి దిగ్బంధంలో పలు పాంతాల ప్రజలు

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లా అంతటా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల రోడ్లపై వర్షం నీరు నిలిచి కాలువలను తలపిస్తున్నాయి. బాపట్ల, రేపల్లె, చీరాల, అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల్లో వర్షం తీవ్రత ఎక్కువగా ఉంది. యద్దనపూడి మండలంలోని పర్చూరు వాగు వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో యద్దనపూడి చిలుకూరిపాలెం మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. బాపట్ల నియోజకవర్గంలో జగనన్న కాలనీలు నీట మునిగాయి. వర్షం నీరు ఎటు పోయే మార్గం లేక కాలనీ వాసులు ఇంటి నుంచి బయటకు రావాలంటే నానా ఇబ్బందులు పడుతున్నారు. చీరాల నియోజకవర్గంలోని ప్రధాన రహదారులు నీటి మడుగులను తలపిస్తున్నాయి. ఓడరేవు ప్రాంతంలో ఇళ్లలోకి వర్షం నీరు వచ్చాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరో మూడు రోజులు పాటు వర్షాలు ఉంటాయనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో తీర ప్రాంతాల్లో మరింతగా వర్షం నీరు నిలిచే ప్రమాదం ఉంది. ఇప్పటికే పలు గ్రామాల మధ్య రోడ్లు కోసుకుపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అద్దంకి నియోజకవర్గంలో అత్యధికంగా 136.4 మీ.మీ వర్షపాతం నమోదైంది. జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి అధికార యంత్రాగానికి ముందస్తు సూచనలు చేయటంతో అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ ద్వారా సేవలు పొందాలని అధికారులు తెలుపుతున్నారు.

అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర బ్యూరో - ఒంగోలు : భారీ వర్షాల నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మంగళవారం ఒంగోలులోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో వర్షాలపై కలెక్టర్, అధికారులతో మంత్రి సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ వర్షాల కారణంగా ఆస్తి నష్టం, ప్రాణ నష్టం, పశు నష్టం జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలి. ముంపు ప్రభావిత గ్రామాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి. విద్యుత్ వైర్లు తెగిపడిన చోట వెంటనే విద్యుత్ పునరుద్ధరించాలి. పునరావాస కేంద్రాల్లో నాణ్యమైన ఆహారం, క్లోరినేషన్ చేసిన మంచి నీరు అందించాలి. వర్షాలు తగ్గేవరకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి.అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయి పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు కురిసిన వర్షాలు జిల్లాలోని వర్షాభావ ప్రాంతాలలో సాగుకు ఉపయోగకరంగా ఉన్నాయి. అయితే ఇప్పటికే సాగు చేసిన పంటలు దెబ్బతినకుండా తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు అవగాహన కల్పించాలి. పంటలు దెబ్బతింటే ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రైతులను ఆదుకుంటాం. చేపల వేటకు వెళ్లవద్దని ప్రభుత్వం హెచ్చరించినందున మత్స్యకారులతోపాటు భృతి కోల్పోయిన వారికి సాయంపైనా ముఖ్యమంత్రి తో చర్చిస్తాం. వర్షాలపై ఆర్.టి.జి.ఎస్. నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న హెచ్చరికలను దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ముఖ్యంగా కాజ్వేలపై నీళ్లు ప్రవహిస్తున్నప్పుడు వాటిపై రాకపోకలు సాగించకుండా చూడాలని చెప్పారు. మహిళా పోలీసులు, వి.ఆర్.ఏ.లు, స్థానిక సిబ్బందితో గస్తీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడడంతోపాటు నీరు కలుషితం కాకుండా నాణ్యతా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు చురుకుగా చేపట్టాలని మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి అధికారులకు సూచించారు.

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో నిత్యవసర వస్తువులు పంపిణీ :

ప్రకాశం జిల్లాకు సంబంధించి 38 మండలాలలో పది (10) మండల్ లెవల్ స్టాక్ పాయింట్లు కలవు. వీటిలో 2 మండల లెవల్ (ఒంగోలు, సింగరాయకొండ) పాయింట్స్‌కు సంబంధించి 5 మండలాలను తుఫాను ప్రభావిత మండలాలుగా గుర్తించడం జరిగింది. దీని కారణంగా 15,000 కుటుంబాలు ప్రభావితం అవుతాయని అంచనా వేయడం జరిగింది. ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం, 1 కేజీ కందిపప్పు, 1 కేజి పంచదార మరియు 1 లీటరు పామాయిల్ ఇవ్వవలసినదిగా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసియున్నారు. వీటికి సంబంధించి 375 మెట్రిక్ టన్నుల బియ్యం, 15 మెట్రిక్ టన్నుల పంచదార, 15 మెట్రిక్ టన్నుల కందిపప్పు రెండు మండల లెవెల్ స్టాక్ పాయింట్ లలో సిద్ధముగా ఉన్నవి. పామాయిల్‌కు సంబంధించి సరిపడా సరుకు లేదందున పౌరసరఫరాల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వారి ఆదేశాల మేరకు కొనుగోలు చర్యలు జరుగుతున్నాయి. తుఫాను బాధిత ప్రాంతాలలో చౌకధరల దుకాణాలకు పైన తెలిపిన నిత్యావసర సరుకులు పంపించడం జరుగుతుంది.

రెండు కంటైనర్లు సీజ్

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి గ్రానైట్ స్లాబ్‌లతో వెళ్తున్న రెండు కంటైనలను మంగళవారం ఉదయం తెల్లవారుజామున 1:30 నిమిషములకు భూగర్భ గనుల శాఖ అధికారులు సీజ్ చేయడం జరిగింది. గ్రానైట్ రాళ్లను అక్రమంగా తరలిస్తున్నందువలన చీమకుర్తి మండలం పులికొండ గ్రామానికి చెందిన ఆదిత్య గ్రానైట్ ఫ్యాక్టరీ నుండి వెళ్తున్న వాహనాన్ని, ఆర్.యల్. పురం లక్ష్మీ శ్రీనివాస గ్రానైట్స్‌కు చెందిన కంటైనర్లు కంటైనర్ నెంబర్లు ఏపీ 27 టి జెడ్ 2625, టిఎన్ 01 బి క్యు 28 95. వాహనాల్లో అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్నారని ప్రాథమిక నిర్ధారణ అయిందని అధికారులు సీజ్ చేయడం జరిగింది. భూగర్భంలో శాఖ అసిస్టెంట్ జియాలజిస్టు సురేష్ కుమార్ రెడ్డి, అసిస్టెంట్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముంచిన వాన

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : నాగులుప్పలపాడు మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు ప్రజలను అతలాకుతలం చేశాయి. మంగళవారం ఉదయానికి మండలంలోని అన్ని వాగులు పొంగి పొర్లాయి. లోతట్టు ప్రాంతాల్లో జనావాసాల మధ్య నీరు నిలిచింది.ఉప్పుగుండూరులో బి సి కాలనీ ,స్ట్ ఎస్సీ కాలనీ తదితర ప్రాంతాల్లో నీరు నిలబడింది. ఉప్పుగుండూరు పెదగంజాం గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ముప్పాళ్ళ మద్దిరాల కూడా లోతట్టు ప్రాంతాల్లో నీళ్లు నిలిచిపోయాయి. చదలవాడ జాతీయ రహదారిపై నీరు చేరింది దీంతో వాహన చోదకులు ఇబ్బందులు పడ్డారు. కొత్తకోట వాగు మట్టిగుంట వాగు నాగన్న వాగు పొంగి పొర్లుయి. దీంతో ఆయా గ్రామాల మధ్య రాకపోకలు స్తంభించాయి. ఇక పొలాల్లో కూడా నిరు నిలబడడంతో పంటలకు తీవ్ర నష్టం జరిగింది. గుండ్లకమ్మ 15 ఆర్ పరిధిలో సాగుచేసిన వరి పొలాలు పూర్తిగా నీడ మునిగాయి. ఇటీవలె సాగు చేసిన మిర్చి మొక్కలు కూడా నీళ్లలోనే ఉండిపోయాయి. దీంతో రైతాంగం తీవ్రంగా నష్టపోయారు. పలు గ్రామాలలో నేటి మునిగిన ప్రాంతాలను ఎంపీడీవో ఎంఆర్ఓ పరిశీలించారు. ఉప్పుగుండూరు గ్రామంలోని అంబేద్కర్ నగర్ ఇందిరమ్మ కాలనీ వాసులతో ఎంపీడీవో మాట్లాడారు కాలనీలలో నీట మునిగిన ఇళ్లను పరిశీలించారు కొన్ని ప్రాంతాలలో నీటి ప్రవాహం ఉధృతంగా ఉండడంతో జెసిబి సహాయంతో కాలువలు తీయించారు. ఎస్సీ కాలనీలో నే డ్రైనేజీ వ్యవస్థ ఇబ్బందికరంగా ఉండటం గమనించి వర్షాలు దగ్గర వెంటనే సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

నిర్వహణ ఫీజులు

తక్షణమే పాఠశాలలకు చెల్లించాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి బత్తుల శామ్యూల్

విశాలాంధ్ర - చీరాల : ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం అందించే నిర్వహణ ఫీజులు గత రెండేళ్లుగా చెల్లించక పాఠశాల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నూతన ప్రభుత్వం ప్రభుత్వ విద్యా విధానంపై దృష్టి సారించి తక్షణమే నిర్వహణ రుసుములు చెల్లించాలని ఏఐటీయూసీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు. మంగళవారం చీరాల మునిసిపల్ పరిధిలోని పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ నిమిత్తం ప్రభుత్వం చెల్లించే రుసుములును గత ప్రభుత్వం చెల్లించలేదని నూతన ప్రభుత్వమైనా చొరవ తీసుకుని చెల్లించాలన్నారు. ప్రభుత్వం నిర్వహణ రుసుములు చెల్లించక పోవడంతో నాడు నేడు పనులు సైతం పూర్తికాలేదని పాఠశాలలో విద్యార్థులు ఆడుకునేందుకు ఆట స్థలాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అతి తక్కువ వేతనానికి పని చేస్తున్న ఆయాల సమస్యలు పరిష్కరించాలని సమయానికి వారికి జీతాలు సక్రమంగా చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజక వర్గ అధ్యక్షులు అచ్యుతని బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రగతికి బాటలు వేస్తాం

మంత్రి గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర - కొరిశపాడు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా రెండవరోజు కొరిశపాడు మండలం పమిడిపాడు గ్రామంలో జరిగిన పల్లెపండుగ పంచాయితీ వారోత్సవాలు కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పమిడిపాడు గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించదలబెట్టిన పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. వర్షం కురుస్తున్న లెక్క చేయక అభివృద్ధి పనులకు మంత్రి శ్రీకారం చుట్టారు. కొరిశపాడు మండలంలోని అన్ని గ్రామాలకు కలిపి దాదాపుగా రూ. 11కోట్ల 80 లక్షల రూపాయలు మంజూరయ్యాయని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సీ కాలనీ వాసులు సామాజిక భవనం మరియు మరుగు కాలువల నిర్మాణాలు చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకురాగా త్వరలో మంజూరు చేయడం జరుగుతుందని పల్లె ప్రగతికి బాటలు వేసి మునుపెన్నడూ లేనివిధంగా పంచాయతీలను తీర్చిదిద్దుతామని తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ. 4500 కోట్లతో గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తోందని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు, గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రవ్యాప్తంగా 30వేల పనులకు సుమారు 4500 కోట్లతో అభివృద్ధి పనులు కు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అద్దంకి నియోజకవర్గంలో సుమారు 60 కోట్లకు పైగా నిధులతో గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు గృహాలు గోకులం షెడ్లు పంట కాలువలు ఫారం పాండ్ల పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో గ్రామాల్లో ఒక అభివృద్ధి పని జరగలేదని పేర్కొన్నారు జగన్ పాలనలో పంచాయతీలను నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర ప్రగతికి బాటలు వేశారని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రోడ్లు త్రాగునీరు పారిశుధ్యం వీధిలైట్లు ఏర్పాటు చేసి అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని ఆయన వెల్లడించారు.వైసీపీ ప్రభుత్వం సంస్కృతి సంప్రదాయాలను పక్కన పెట్టి గ్రామాలను నాశనం చేసింది.పండుగలకు వేదికగా గ్రామాలు ఉండేవి. కాని వైసీపీ ప్రభుత్వం సంస్కృతి సంప్రదాయాలను పక్కన పెట్టి గ్రామాలను నాశనం చేసిందని కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో నరేగ నిధులను ఉపయోగించి గ్రామాలను అభివృద్ధి చేయడం జరిగిందని కానీ వైసీపీ ప్రభుత్వం నరేగ నిధులను పక్కదారి పట్టించి జేబులు నింపుకుందని చంద్రబాబు నాయుడు పాలనలో మాత్రమే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. జగన్ పాలనలో జలజీవన్ మిషన్ ను నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు.ఆ జలజీవన్ మిషన్ లో కూడా 100 కోట్ల స్కామ్ చేసి పేదలకు మంచినీరు ఇచ్చే విషయంలో కూడా నిధులను దోచుకున్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు ఉండే ప్రాంతాల్లో అభివృద్ధి జరగకుండా చేసిన ఘనత వైసీపీదేనని కూటమి ప్రభుత్వంలో పంచాయతీరాజ్ వ్యవస్థను గాడిలో పెట్టి గ్రామాలకు పూర్వ వైభవం తీసుకొస్తామని తద్వారా గ్రామాల్లో ప్రగతి పుంజుకుంటుందని అందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొరిశపాడు మండల టిడిపి జన సేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హనుమంతుని పాడు ఎస్సై కే.మాధవరావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఎస్సై మాట్లాడుతూ వాహన దారులు, రైతులు, ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అన్నారు. అలానే విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌లు చిన్న పిల్లలు ముట్టుకోకుండా చూడాలని, అత్యవసరమైతే తప్ప బయటకి వెళ్లకూడదని, వ్యవసాయ పొలాల దగ్గర బోరు మోటర్ దగ్గర రైతులు అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా మట్టి మిద్దెలో ఉండరాదని భారీ వర్షాల కారణం వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రజలను కోరారు. అలానే చిన్న పిల్లలు ఈత కోసం కుంటలు,చెరువులు లో దిగి చనిపోయే ప్రమాదం వుంది కాబట్టి తల్లిదండ్రులు అప్రమత్తంగా వుండాలని, వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా చూసి నడపాలని జారి పడే ప్రమాదం వుంది,కావున సమస్య వుంటే వెంటనే ఫోన్ చేసి ఎస్సై హెచ్ఎంపాడు ఫోన్ నెంబర్ 9121102211 కు తెలియపరచగలరు.

పల్లెల, అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-మార్కాపురం : మహాత్మాగాంధీ కన్న కలలను నిజం చేయాలనే లక్ష్యంతో గ్రామీభివృద్ధే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. పంచాయితీ సంబరాల కార్యక్రమంలో భాగంగా ఆయన మంగళవారం మండలంలోని రాయవరం, కోలభీమునిపాడు తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పలు సీసీ రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, పాఠశాలలు, ఆరోగ్యం, నీరు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ఆయా సౌకర్యాలను కల్పిస్తుందని అన్నారు. గత నాలుగు మాసాల కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమానికి సంబంధించి అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని అన్నారు. వెనుకబడిన పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం డివిజన్ పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టితో ఉన్నారని ఎమ్మెల్యే కందుల అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్ పాల్గొన్నారు.

పంట పొలాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : తుఫాను కారణంగా పంట పొలాలలో వర్షపు నీటి నిల్వలను తొలగించాలని వ్యవసాయ అధికారి రంగాకృష్ణ రైతులను కోరారు. మంగళవారం మండలంలోని వెలిగండ్ల, కంకణపాడు పంట పొలాలను పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా పరిశీలించారు. ఆయన రైతులతో మాట్లాడుతూ సజ్జ, కంది, వరి పంట పొలాల్లో వర్షపు నీరు నిల్వలను తొలగించుకోవాలని చూపించారు, వర్షం తగ్గిన వెంటనే పొటాషియం నైట్రేట్ 10 గ్రాములకు ఒక లీటర్ నీటిని కలిపి ఒక ఎకరాకి 200 లిటర్లు పిచికారి చేయాలని, సజ్జ కంకులు మొల కెత్తకుండా ఒక లీటర్ నీటికి 50 గ్రాములు ఉప్పు నీటిని కలిపి చల్లాలని వరిలో అగ్గి తెగులు నివారణకు ట్రైకోజెల్ 0.6 గ్రాములు ఒక లీటర్ కి లేదా కాసు మైక్రాన్ రెండు మిల్లీ మీటర్లు లేదా ఒక లీటర్ పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి హనుమాన్ సాహెబ్, పండ్ల తోటల పెంపక అధికారి అంజలి పాల్గొన్నారు.

విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-పామూరు : గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో చెరువులు, కుంటలు కాలువల్లోకి నీరు చేరుతున్నది. అందువలన ప్రజలు ముఖ్యంగా దసరా సెలవులకు గ్రామాలకు వచ్చిన విద్యార్థిని విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఆ ప్రాంతాలకు వెళ్లకుండా తల్లిదండ్రులు పిల్లలకు సూచించాలని టి కిషోర్ బాబు కోరారు. వర్షాల దృష్ట్యా ద్విచక్ర వాహన ప్రయాణాలు మానుకోవాలని అన్నారు. ముఖ్యంగా పిల్లలు విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామ శివార్లలో ఉన్న కుంటలలో కూడా నీటి లోతు అర్థం కాదని, ఆ ప్రాంతాలకి పిల్లలు దూరంగా ఉండాలని సూచించారు. మండలంలో ఎక్కడ ఎలాంటి చిన్న ఘటన జరిగిన వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని మండల ప్రజలకు ఎస్సై కిషోర్ బాబు విజ్ఞప్తి చేశారు.

యడవల్లిలో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలం ఎడవల్లి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం దోర్నాల మండల వ్యవసాయ అధికారి జవహర్లాల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పత్తి మిరప పంటలను పరిశీలించడం జరిగినది. రెండు రోజుల నుంచి కురిసే వర్షాలను వల్ల ఫైర్‌లో ఉన్నటువంటి నీటిని కాలువల ద్వారా బయటకు పంపే విధంగా ఉండాలని రైతులకు సూచించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఏరువ మల్లికార్జున రెడ్డి, మండల వ్యవసాయ అధికారి జవహర్లాల్ నాయక్, వీఏఏలు విశ్వనాథ్, సంధ్య భాయి, ప్రకృతి వ్యవసాయ మండల విభాగము ఎడవల్లి యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

భారతరత్న అబ్దుల్ కలాం జయంతి

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రంథాలయ శాఖ ఎల్ సుమతి అధ్యక్షతన మంగళవారం భారత అను పితామహుడు మాజీ రాష్ట్రపతి భారతరత్న స్వర్గీయ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రథమంగా గ్రామ సర్పంచి కేసనపల్లి కృష్ణయ్య అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

కుక్కలతో బెంబేలెత్తుతున్న పాదచారులు

విశాలాంధ్ర-కురిచేడు : కురిచేడు గ్రామ పంచాయతీలో రోజు రోజుకు వీధి కుక్కల స్వైర విహారం ఎక్కువైంది. రాత్రిపూట బయటకు వెళ్లాలంటే జనం భయపడుతున్నారు. బజారులో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. వీధి కుక్కలు బజార్లో గుంపులు గుంపులుగా చేరి వాటికి అవే కరుసుకుంటూ వాహనదారులకు అడ్డుపడగా క్రిందపడి కాళ్లు చేతులు గాయాలైన సంఘటన నలు చాలా జరిగాయి. కొన్ని సమయాలలో వాహనదారుల వెంటపడి కరుస్తున్న దాఖలాలు కూడా ఉన్నాయి. పాదచారులు గాని వాహనదారులు గాని ప్రయాణం చేయాలంటే వీధి కుక్కలకు భయ పడుతున్నారు. ఈ నేపథ్యంలో గత రాత్రి కూడా నాలుగు మందికి వీధి కుక్కలు కరిచి గాయపరిచాయి. మంగళవారం ఉదయం కూడా ఒక మహిళను వీధి కుక్కలు వెంటాడి గాయపరచిన సంఘటన జరిగింది. ఈ వీధి కుక్కలు తరచుగా మెయిన్ బజార్ వెంట ఉన్న మెయిన్ సెంటర్ నుండి పాత పోలీస్ స్టేషన్ గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద పాత ఎన్ ఎస్ వి కాలనీ వద్ద ఎక్కువగా ఆవాస ప్రాంతాలకు ఏర్పాటు చేసుకొని వివాహనదారులను పాదచారులను వెంటపడి గాయాలు చేయటం పరిపాటిగా మారింది. దీనికంతటికీ కారణము చికెనకోట్లు వద్దగా వ్యర్థాలను అక్కడే పడవేగా వాటిని తిని అక్కడే ఆవాస ప్రాంతాలుగా ఉంటూ పిల్లలను ప్రజలను కరుస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. రాత్రి సమయాలలో వాహనదారులు గాని పాదచారులు మరీ భయపడుతున్నారు చికెన్ షాప్ యజమానులు వ్యర్థాలను కుక్కలకు వేయకుండా సుదూర ప్రాంతాలకు తీసుకెళ్లి పడవేయడం వల్ల కొంతమేర కుక్కల గుంపులను లేకుండా చేయవచ్చునని ప్రజలు చర్చిం చుకుంటున్నారు.

శనగ విత్తనాలకు రిజిస్ట్రేషన్

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో శనగ విత్తనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ కార్యక్రమం జరుగుతుందని మండలా వ్యవసాయ అధికారిని కే రాజశ్రీ తెలిపారు ఎడమ కళ్ళు రాజుపాలెం రైతుల సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. పూర్తి ఖరీదు తింటానికి 9400 సబ్సిడీ 2,350 ఫోను కట్టవలసిన మొత్తం 7050 కే ఏ కె 2 రకం (క్వింటాకు) 12100 సబ్సిడీ రో 9075 అని తెలిపారు. ఇప్పటివరకు జేజి 11 రకం 1394 క్వింటాలు, కె ఏ కె 2 రకం 1394 క్వింటావు శనగలు విత్తనాలు రెండురోజులు మండలానికి కేటాయించారని తెలిపారు.

రాచర్లలో పల్లె పండుగ వారోత్సవాలు

విశాలాంధ్ర-రాచర్ల : రాచర్ల పంచాయతీలో రూ. 40 లక్షల రూపాయల, అంతర్గత సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ముత్తుముల పల్లె పండుగ ప్రగతికి అండగా కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు రాచర్ల గ్రామ పంచాయతీలో నిర్వహించిన "పంచాయతీ వారోత్సవాల్లో" గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాచర్ల గ్రామ పంచాయతీలోని ఫారం గ్రామంలో రూ. 10 లక్షలు, పలుగుంటి పల్లె గ్రామంలో రూ. 10 లక్షలు మరియు రాచర్ల గ్రామంలో రూ. 20 లక్షల రూపాయలు మొత్తం రూ. 40 లక్షల రూపాయలతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన శిలాఫలకానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆవిష్కరించారు.. రాష్ట్రంలో గత వైసీపీ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని, నాడు జరిగిన నష్టాలను అధిగమిస్తూ గ్రామాలను అభివృద్ధి చేయటానికి ఎన్డీయే ప్రభుత్వం కంకణం కట్టుకుందని, అందులో భాగంగానే "నవంబర్ 14 నుండి 20 వరకు" జరిగే పంచాయతీ వారోత్సవాల్లో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ వెంకట రామిరెడ్డి, ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ డీఈ సుబ్బారెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ పీడీ జోసెఫ్ కుమార్, హౌసింగ్ ఏఈ విజయకుమారి, మండల పార్టీ అధ్యక్షులు కటికె యోగానంద్, జిల్లా నాయకులు గోపిరెడ్డి జీవనేశ్వర రెడ్డి, దప్పిలి కాశిరెడ్డి, షేక్ తాహీర్ బాషా, పంకా మాధవ్, వీరాచారి, యల్లా కృష్ణ, సొంటం కళ్యాణ్ రెడ్డి, వేల్పుల రంగరాజు, మనోహర్, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

VASTU HOUSING FINANCE

యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఏ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర.
సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం -2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలకు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా సంబంధిత నోటీసులో పేర్కొన్న బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా ఈ కింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్ట నిబంధనల్లో నిబంధనల 9తో చదివే సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు ఈ కింద వివరించిన షెడ్యూల్ ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని,ఈ ఆస్తితో ఏ ఒప్పందాలైనా ఈ కింద పేర్కొన్న మొత్తం బకాయి మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైనవాటి కొరకు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ బ్రాంచ్ చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత , హామీదారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

వ. నం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎకౌంట్ నం.	డిమాండ్ నోటీసు తేదీ మొత్తం బకాయి	ఆస్తి యొక్క వివరాలు	స్వాధీనత రకం & తేదీ
1	షేక్ హసీనా, షేక్ ముస్తాక్ అమీన్ అహ్మద్ HL0000000058168	20-నవంబరు-23 14-నవంబరు-2023 నాటికి రూ.1536811	పొదిలి గ్రామం, ఎస్.నం.203/1, ప్లాట్ నం.99, డి.నం.8-228-1-3-1, పొదిలి గ్రామ పంచాయతీ ఏరియా, పొదిలి, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523240. కొలత: 747 చదరపు అడుగుల విస్తీర్ణం.	భౌతిక స్వాధీనత స్వాధీనత తేదీ: 10-అక్టోబరు-2024
2	మణికొండ రామకృష్ణ, మణికొండ శివపార్వతి, మణికొండ వనజ, మణికొండ రాంబాబు, LP0000000015462	19-జూన్-23 12- జూన్-2023 నాటికి రూ.1988163	ఎస్.నం.203/4 డి.నం.3/25, తూర్పు వెంకటాపురం గ్రామం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా, అంకమ్మతల్లి గుడి వద్ద, దర్శి, కనిగిరి, ఆంధ్రప్రదేశ్-523247	భౌతిక స్వాధీనత స్వాధీనత తేదీ: 10-అక్టోబరు-2024

తేదీ: 16.10.2024
ప్రదేశము: ఒంగోలు

అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

ఈ -క్రాప్ నమోదు సామాజిక జాబితాల పరిశీలన

విశాలాంధ్ర-మద్దిపూడి : మద్దిపూడి మండలంలో గార్లపేట రైతు సేవా కేంద్రంలోని వేమవరం రెవెన్యూ గ్రామ పంచాయతీ నందు మండల వ్యవసాయ అధికారి సి.హెచ్. వెంకటేష్ ఆధ్వర్యంలో ఖరీఫ్ 2024 ఈ - పంట నమోదు చేసిన రైతులు జాబితాను సామాహిక తనిఖీలను మంగళవారం నిర్వహించారు. మద్దిపూడి మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల యందు ప్రదర్శించిన జాబితాలలో తప్పులు ఉంటే రైతులు సరిచేసుకునే విధంగా గ్రామ సభలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఖరీఫ్ 2024 జాయింట్ అజ్మోమెషీ పద్ధతిలో వి ఆర్ వోలు, సర్వేయర్లు, గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్లు చేత క్షేత్రస్థాయిలో ఈ పంట నమోదు చేయించుకున్న రైతులు ఏమైనా పొరపాట్లు ఉన్నట్లయితే 16వ తేదీ లోపు రైతు సేవా కేంద్రం సిబ్బందిని కలిసి రాత పూర్వకంగా అర్జీ ఇచ్చి సరి చేసుకోవలసిందిగా తెలియపరిచారు. అనంతరం గ్రామ సభ నందు గ్రామ వ్యవసాయ సహాయకురాలు ఏ. స్వాతి చేత గ్రామ రైతుల యొక్క ఈ పంట నమోదు వివరాలు చదివి వినిపించటం జరిగినది. ఈ ముఖ్య కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

యువతకు ఆదర్శనీయుడు అబ్దుల్ కలాం

టీడీపీ నేత యారవ శ్రీనివాసులు

విశాలాంధ్ర-పామూరు : మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఆదర్శప్రాయులని మండల టిడిపి నేత యారవ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం స్వయంకృషి సేవా సంస్థ కార్యాలయంలో భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు నిర్వహించారు. కలాం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు ఈ సందర్భంగా యారవ శ్రీనివాసులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన కలాం భారత దేశ ప్రథమ పౌరుడి స్థాయికి ఎదిగిన వైనం నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రజ్ఞుడు, జీవితాంతం దేశ ప్రతిష్టత కోసం తపించిన దేశభక్తుడు ఏపీజే అబ్దుల్ కలాం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, పంచాయతీ వార్డు సభ్యులు పిడుగు. శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు షేక్ గౌస్ బాషా, ఆర్ఆర్ రఫీ, మాచర్ల రహిమాన్, పులి నాయబ, మితికల.నారాయణ, మిలటరీ ఖాసిం, సంస్థ సభ్యులు సయ్యద్ జిలాని భాష, షేక్ జిలాని, కే వెంకటనారాయణ, వాయునేని రాఘవ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో దామచర్ల సత్య

విశాలాంధ్ర-జరుగుమల్లి : మండల పరిధిలోని దావగూడూరు గ్రామానికి చెందిన దామచర్ల శ్రీనివాసరావు కుమార్తె వివాహము వేడుకకు ఆయన స్వగృహము నందు హాజరైన ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య. ఈ కార్యక్రమంలో ఆయన మొదటిగా నూతన వధూ వరులను నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని మనస్పూర్తిగా ఆశీర్వదించడం జరిగింది. అనంతరం సదరు మండల టిడిపి పార్టీ ముఖ్య నాయకులతో మాట్లాడి విషయాలు అడిగి తెలుసుకున్నారు.

అభివృద్ధి సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : అభివృద్ధి సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు కావేటి శేషయ్య అధ్యక్షతన పల్లె పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొని నందనవనం నుండి గమలపాలెం వరకు సీసీ రోడ్డుకు 30 లక్షల రూపాయలతో మరియు తిమ్మారెడ్డిపల్లి పంచాయతీ ఎలుకవారి పల్లి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో ఒక 1.కోటి రూపాయలతో బి.టి రోడ్డుకు చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 4500 కోట్లతో 30 వేల పనులు చేపడుతున్నారని తెలిపారు. అలానే ప్రభుత్వం ఏర్పడ్డ నాలుగు నెలల్లోనే ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేయడం ఒక రికార్డ్ అని అన్నారు. అలానే వైసీపీ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి పడకేసింది. అలానే టీడీపీ ప్రభుత్వంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు. అలానే అవినీతి చేయడం తప్ప అభివృద్ధి అనే పదానికి అర్థం తెలియని వ్యక్తి జగన్ అని విమర్శించారు. అలానే దేశాభివృద్ధికి పట్టుకొమ్మలైన పంచాయతీలను జగన్ నిర్వీర్యం చేశారన్నారు. అలానే అభివృద్ధి సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అలానే వచ్చే ఐదేళ్లలో కనిగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాల గా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ముప్పా రంగసాయి యాదవ్, గాయం రామిరెడ్డి, పెన్నా గురవయ్య, మండల ఎంపీపీ గాయం సావిత్రి, నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి, సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, సర్పంచ్ కూడలి దశరథ అరుణ, పెంచికల రామకృష్ణ, కూరాకు బాల నారాయణ యాదవ్, చీకటి వెంకట సుబ్బయ్య, బత్తుల రంగయ్య, ఆకుపాటి శ్రీను, సుమిత్ర తిరుపతిరెడ్డి, పరిసపోగు కృపారావు, యేసయ్య, దేవిరెడ్డి రాజా రామిరెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్యం షాపులు వద్దు..మహిళల ఆందోళన

విశాలాంధ్ర-కంభం : మద్యం షాపులు తమ ఏరియాలో వద్దని మహిళలు మంగళవారం ఎక్సైజ్ సీఐ కొండారెడ్డికి వినతి పత్రం అందజేశారు కంభం బస్టాండ్ వద్ద గల సాయిబాబా నగర్ ఏరియాలో మద్యం షాపుల వల్ల మహిళలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని ఇక్కడ మద్యం షాపులు తీసి వేరే చోటికి మార్చుకోవాలని మహిళలు ఆందోళన చేశారు ప్రస్తుతం రెండు మద్యం షాపులు ఉండగా మరల ఇంకొక మద్యం షాపు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏరియా నుంచి ఆల్ఫా స్కూల్‌కి వెళ్లే విద్యార్థులు ఈ మద్యం షాపుల మీద నుండి స్కూలుకు వెళ్లాల్సి వస్తుంది. మద్యం తాగి మందుబాబులు మహిళల, విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు గతంలో మందుబాబుల పైన పోలీసులకు కంప్లైంట్ చేశానా ఫలితం లేదని వారన్నారు. ఈ మద్యన షాపులను తీసి ప్రజలకు దూరంగా ఉండేటట్లు చూడాలని ఎక్సైజ్ సీఐ కొండా రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయి బాబా నగర్ నివాసులు మహిళలు పాల్గొన్నారు.

గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే

విశాలాంధ్ర-బేస్తవారిపేట : గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే సందర్భంగా స్థానిక బిలీవర్స్ ఈస్టర్న్ చర్చ్ పాదర్ గుర్రం జాన్ రంగయ్య ఆధ్వర్యంలో మంగళవారం చేతులు కడిగే కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం శుభ్రమైన చేతుల్లోనే ఉందని, ఎప్పుడూ చేతులు శుభ్రంగా ఉండాలన్నారు.

దేశానికి కలాం సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-కనిగిరి : మాజీ రాష్ట్రపతి భారతరత్న అవార్డు గ్రహీత ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు మంగళవారం కనిగిరి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మున్సిపల్ కమిషనర్ డానియల్ జోసఫ్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలో ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన అబ్దుల్‌కలాం భారత అణురంగంలో అత్యున్నతస్థాయికి చేరి అనేక సేవలు అందించిన గొప్ప శాస్త్రవేత్త అని అన్నారు. అలాగే ఆయన భారత రాష్ట్రపతిగా దేశానికి మంచి సేవలు అందించిన చిరస్మరణీయుడని అన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం వినయం, ముందుచూపు, విజ్ఞానం, విద్య మీద ఉన్న చంచలమైన అంకితభావం లక్షలాది మంది హృదయాలలో చెరగని ముద్ర వేశారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రసాద్, ఏ ఈ కోటేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయిబ్ రసూల్ కౌన్సిలర్లు తమ్మినేని సుజాత దేవకి రాజీవ్ పిచ్చి రెడ్డి అరునోదర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

శనగ విత్తనాల రిజిస్ట్రేషన్

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని అన్నీ రైతు సేవా కేంద్రాలలో శనగ విత్తనాలకి సంబంధించి రిజిస్ట్రేషన్ కార్యక్రమం జరిగిందని మండల వ్యవసా యాధికారి విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. గిద్దలూరు రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. జేజీ-11 రకం పూర్తి ఖరీదు (క్వింటా) రూ. 9400/- సబ్సిడీ రూ. 2350/- రైతు కట్టవలసిన మొత్తం రూ. 7050/- కేఏకే-2 రకం పూర్తి ఖరీదు (క్వింటా) రూ. 12100/- సబ్సిడీ రూ. 3025/- రైతు కట్టవలసిన మొత్తం రూ. 9075/- అని తెలిపారు. ఇప్పటి వరకు జేజీ-11 రకం 743 క్వింటాలు కేఏకే -2 రకం 1258 క్వింటాలు శనగ విత్తనాలు గిద్దలూరు మండలం కి కేటాయించారు. శనగ విత్తనాలు కావాల్సిన రైతులు మీ గ్రామంలోని రైతు సేవా కేంద్ర సిబ్బంది ని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని తెలిపారు. ఈ సంవత్సరం గిద్దలూరు మండలంలోని సుమారు 4500 ఎకరాల్లో శనగ పంట సాగు చేయవచ్చని తెలిపారు.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

విశాలాంధ్ర-మార్కాపురం : కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం భారతరత్న, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ అన్నా కృష్ణ చైతన్య కలాం చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణ వ్యవస్థకు అణు శక్తిని జోడించిన మిస్సైల్ మ్యాన్ అని అనే లాగా అంతర్జాతీయంగా భారతదేశానికి గొప్ప పేరు ప్రఖ్యాతులు తీసుకుని వచ్చిన మేధావి కలాం అని ఆయన సేవలను కొనియాడారు. అలాగే రాష్ట్రపతిగా తన సేవలు అందించి, విలువలతో కూడిన రాజకీయాలను నడిపిన నాయకుడని అన్నారు. పేపర్ బాయ్ గా ప్రస్థానం ప్రారంభించి ఏరో స్పేస్ ఇంజనీరింగ్ పూర్తి చేశారని, క్షిపణి శాస్త్ర విజ్ఞాన రంగంలో చిరస్మరణీయ సేవలు అందించారని డాక్టర్ అన్నా కృష్ణ చైతన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రోగ్రాం కోఆర్డినేటర్ పాలెం అనిల్ కుమార్, ఏవో బి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్, కే రాముడు, కే కిషోర్ బాబు, ప్రసన్న మురళి , జే రమణారెడ్డి, ఏ. అమృతవల్లి, పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్ వి ఎస్ ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

లేబర్ ఇన్సూరెన్స్‌ను కార్మికులు, కర్షకులు సద్వినియోగం చేసుకోవాలి

– రేపల్లె కార్మిక శాఖ అధికారి ప్రభాకర్

విశాలాంధ్ర - రేపల్లె : ఏడాదికి రూ. 22 మాత్రమే చెల్లించి లేబర్ ఇన్సూరెన్స్ సద్విని యోగం చేసుకో వాలని రేపల్లె కార్మిక శాఖ అధికారి ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు కాకుండా కూలీలతో పాటు అందరు అర్హులే అన్నారు. తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి అన్నారు. 5 ఏళ్లకు ఒకేసారి రూ. 110 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. 18 నుండి 55 సంవత్సరాలు ఉన్న స్త్రీ, పురుషులు అర్హులు అన్నారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు, జిరాక్స్ జత చేయాలని బ్యాంకు చలానా జత చేసి లేబర్ ఆఫీస్‌లో ఇవ్వాలన్నారు. పాలసీదారు సహజ మరణం పొందితే రూ. 1,30,000 ఇన్సూరెన్స్, అలాగే ప్రమాదవశాత్తూ మరణం సంభవిస్తే రూ. 6,00000, ఒక ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు వుంటే ఒక్కొక్కరికి వివాహ నజరానాగా రూ. 30,000, పొందవచ్చన్నారు. ప్రసూతి కానుకగా రెండు కాన్పులకు రూ. 30,000 చొప్పున వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఒక సంవత్సరం పాలసీ పొందిన తరువాత లబ్ధిదారునికి ప్రమాదం జరిగి 50 శాతం వికలాంగులుగా ఉంటే 2.50 లక్షలు, అదే 100శాతం ఉంటే 5 లక్షల పరిహారం పొందే అవకాశం ఉందన్నారు. మండలంలోని కార్మిక అధికారిని(లేబర్ ఆఫీసర్) ఎంపీడీవో, ఎమ్మార్వో, కార్యాలయాలలో సంప్రదించవచ్చునన్నారు.

డీఎస్పీని కలిసిన ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు

విశాలాంధ్ర - రేపల్లె : ఇటీవల రేపల్లె డీఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావును రేపల్లె నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఆలూరు డేనియల్, ఎమ్మార్పీఎస్ నాయకులు బేతపూడి వెంకటేశ్వరరావు, ఎన్ కిషోర్, పి నాగేశ్వరరావు, ఎం నాగేశ్వరరావు, కూచిపూడి రవీంద్ర, ఆలూరి బిక్షాలు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

– ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

విశాలాంధ్ర - వేమూరు : రాష్ట్రంలో కుంటుపడి పోయిన అభివృద్ధిని తిరిగి పునర్నిర్మాణం చేసే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని పెరవలిపాలెం, పెరవలి, చావలి గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి జరగక నిర్లక్ష్యానికి గురయ్యారు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కృషి చేస్తుందన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు గుర్తు చేశారు. ఈ సందర్భంగా సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి వి శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయ బాబు, మాజీ ఎంపీపీ దండే సుబ్బారావు, జనసేన సమన్వయకర్త ఉసా రాజేష్, దాసరి చిన్న, ఉక్కుర్తి నాగయ్య, కంచి సీతారామయ్య, దాది లక్ష్మణరావు, తాసిల్దార్ సుశీల, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగులందరికీ న్యాయం చేయాలి

– జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కే రోశయ్య

విశాలాంధ్ర - రేపల్లె : ఉద్యోగులకు చెల్లించవలసిన ఐఆర్డీఏలు, పాత బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు ఉన్న దీపావళి సందర్భంగా తమ సమస్యలను పరిష్కరించాలని బాపట్ల జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కే.రోశయ్య మంగళవారం రాష్ట్ర ప్రభుత్వానికి లిఖిత పూర్వ కంగా కోరినట్లు తెలిపారు. రాష్ట్ర శాసనసభ ఈనెల 16వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన క్యాబినెట్ మీటింగ్ జరుగు సందర్భంగా ఉద్యోగులందరూ ఎదురుచూస్తున్న ఐఆర్డీ ఏలు, పాత బకాయిలను క్యాబినె ట్ మీటింగ్‌లో చర్చించి ఉద్యోగులందరికీ న్యాయం చేయాలని జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కే రోశయ్య రాష్ట్ర క్యాబినెట్‌ను కోరుతున్నట్లు ఆయన వివరించారు.

ఘనంగా కలాం జయంతి

విశాలాంధ్ర-చీరాల రూరల్ : శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశ ప్రతిష్టను పెంచి భారత రక్షణ రంగ బలోపేతానికి కృషి చేసిన ఆధునిక పితామహుడు, మాజీ రాష్ట్రపతి భారత రత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలాం సేవా సమితి అధ్యక్షులు షేక్ సలాం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కలాం జయంతిని ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకుంటున్నారన్నారు. కలలు కనండి వాటిని సాకారం చేసు కోండి అన్న నినాదం అందరికీ ఆదర్శం అన్నారు. అనంతరం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో బాలింతలకు పండ్లు, కాయలు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. కార్యక్ర మంలో షేక్ అబ్దుల్ సలాం, సయ్యద్ బాబు, అల్లాబక్ష్, గౌస్, జమీర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ సుభాషిణి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల ప్రగతే పల్లె పండుగ లక్ష్యం

విశాలాంధ్ర - నిజాంపట్నం : గ్రామాల ప్రగతే పల్లె పండుగ కార్యక్రమ లక్ష్యం అని ఎంపీడీఓ ఎన్.నాగలక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని బొర్రావారిపాలెం, కళ్లిఫలం గ్రామాల్లో నిర్వహించిన “పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు” కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. గ్రామాల అభివృద్ధి, గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడమే ఈ పల్లె పండుగ కార్యక్రమం లక్ష్యమన్నారు. దానిలో భాగంగా ఉపాధి హామీ పథకం కింద నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలను చేపట్టి త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ ఎం.రవిశంకర్, బొర్రావారిపాలెం సర్పంచ్ కేసన సోమయ్య నాగ ముత్యాలమ్మ, కళ్లిఫలం సర్పంచ్ చిట్టి బాబు, ఎంపీటీసీ బొర్రా సురేంద్ర, పంచాయతీ కార్యదర్శి బి.వీరాస్వామి, వీఆర్వో సుభాని, కళ్లిఫలం టీడీపీ నాయకులు డీవీఆర్, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అనంతవరంలో పల్లె పండుగ వారోత్సవాలు

విశాలాంధ్ర -యద్దనపూడి : మండలంలోని అనంతవరం, సూర వరపు పల్లె, గ్రామాలలో పల్లె పండుగ వారోత్స వాలు, నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సీసీ రోడ్లకు, గోకుల షెడ్లకు, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, గుదే తారక రామారావు, మండల టీడీపీ అధ్యక్షులు నల్లపనేని రంగయ్య చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పల్లె పండుగ పంచాయతీ వారోత్స వాలను ప్రతిష్టాత్మక నిర్వహిస్తుందని, రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కూటమి సర్కారు శ్రీకారం చుట్టిందని అన్నారు. 40.41 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు, గోకుల షెడ్లు, ఫారంఫాండ్స్‌కు, హార్టికల్చర్ పలు రకాల కార్యక్రమాలకు శంకుస్థాపన చేయగా, సూరవరపల్లెలో సీసీ రోడ్లకు షెడ్లకు శంకు స్థాపన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొరటాల వంశీకృష్ణ, కోయ సతీష్, ఎంపీడీవో షేక్ మహమ్మద్ అఖిబ్ జావిద్, కొరటాల స్వాములు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

విశాలాంధ్ర-చీరాల రూరల్ : పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల్లో భాగంగా చీరాల మండలం గాంధీ నగర్ పంచాయితీ పరిధిలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివ సుబ్రమణ్యం మాట్లాడుతూ పంచాయితీకి అవసరమైన మౌలిక సదుపాయాలు పల్లె పండుగ కార్యక్రమం ద్వారా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీరాజ్ డీఈ స్వర్ణ శేషయ్య, ఉపాధి హామీ పథకం ఏపీఓ దాసు, సిబ్బంది, ఈఓ పీ ఆర్ అండ్ ఆర్ డీ రామకృష్ణ, స్థానిక తెదేపా నాయకులు రాజేష్, చారుగుళ్ళ గురు ప్రసాద్, మురళి, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

దళితులపై బెదిరింపు ధోరణి తగదు

విశాలాంధ్ర-పర్చూరు: రాష్ట్రంలో మద్యం షాపులు దక్కించుకున్న దళితులను బెదిరించటం సహేతుకం కాదని వైసీపీ దళిత నాయకులు గేరా స్వరాజ్ తెలిపారు. స్వేచ్ఛయుతంగా డ్రాలో మద్యం లైసన్సులు పొందిన వారిని భయభ్రాంతులకు గురిచేయటం సమంజసం కాదని, అలాంటి చర్యలను ప్రభుత్వం నిరోధించి బాధితులకు అండగా ఉండాలని స్వరాజ్ కోరారు.

కలాం జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-రేపల్లె : అబ్దుల్ కలాం జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం అని బీజేపీ నాయకులు పిన్ని సాంబశివరావు అన్నారు. మంగళవారం డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత కలలు కని నిజం చేసుకోవాలని బోధించారన్నారు. అతని జీవితం యువత కోసం, దేశ ప్రజల కోసం ఏ స్వార్థం లేకుండా తన జీవితాన్నే అంకితం చేసిన మహనుభావుడు అని మనదేశంలో పుట్టటమే గర్వకారణం అన్నారు. ఒక సైంటిస్ట్‌గా ఒక విద్యావేత్తగా ఒక రాష్ట్రపతి గా అన్ని రంగాల్లో కలాం తన ప్రతిభను యువతకు మార్గదర్శిగా చూపించారని కలాం సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కే హనోక్ బాబు, టి రవితేజ, నరసింహ, బందారు రమేష్, పాల్గొన్నారు.

గ్రామాలలో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-అద్దంకి : తుఫానుకి రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి కొర్రపాటి వెంకట కృష్ణ తెలిపారు. మంగళవారం వెంకటాపురం, విప్పర్ల వారి పాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వ హించారు. ఏవో మాట్లాడుతూ గత రెండు రోజుల నుండి 15 సెంటీమీటర్ల వర్షపాతం మండలంలో నమోదు అయిందని, మినుము, మొక్కజొన్న, పొగాకు పంటలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. ఉద్యాన శాఖ అధికారిని దీప్తి మాట్లాడుతూ రాయితీపై తైవాన్ స్ప్రేయర్లు అందిస్తున్నట్లు తెలిపారు. సర్పంచ్ బొని గల శాంతమ్మ, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు గ్రామ వ్యవసాయ సహాయకులు సీత, పశుసంవర్ధక సహాయకులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో పల్లె పండుగ

విశాలాంధ్ర - మార్టూరు : మండలంలోని బొబ్బేపల్లి, రాజు గారి పాలెం, లక్కవరం గ్రామాలలో అధికారులు మంగళవారం పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వై శ్రీనివాసరావు, ఈవో ఆర్ డి రామాంజనేయులు ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

విశాలాంధ్ర-పర్చూరు: పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మంగళ వారం మండలంలోని గర్నెపూడి, ఏదుబాబు, తన్నీరువారిపాలెం గ్రామాలలో రోడ్లు, వాటర్‌ప్లాంట్ నిర్మాణానికి రూ.14 లక్షలతో అభివృద్ధి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రద్యుమ్నకుమార్, ఈఓఆర్డీ కొసనా సత్యనారాయణ, అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

మోటార్ వాహనాల నిందితుల అరెస్ట్

విశాలాంధ్ర- బల్లికురవ : మోటార్ సైకిల్లు దొంగిలించిన కేసులో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్టు ఎస్సై జీవీ చౌదరి తెలిపారు. మండల పరిధిలోని కొత్తూరు గ్రామం అరుణగిరి తండా వద్ద ఒక బైకు, పల్నాడు జిల్లా వినుకొండ టౌన్‌లో మరొక బైకు చోరీకి పాల్పడిన తన్నీరు నరసింహారావు, గోగు నరసింహారావులను మంగళవారం కొప్పెరపాడు గ్రామం వద్ద ఎస్సై జివి చౌదరి అదుపులోకి తీసుకొని వారి వద్దనుండి రెండు మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీరిని అద్దంకి కోర్టుకి హాజరపరిచారు. వీరిపై గతంలో నరసరావు పేట వన్‌టౌన్, శావల్యాపురం, అద్దంకి, పుల్లలచెరువు పోలీస్ స్టేషన్‌లో దొంగతనం కేసులు నమోదు కాబడినట్లు ఎస్సై తెలిపారు.

చేతులు శుభ్రతతో ఆరోగ్యం

విశాలాంధ్ర-పర్చూరు: చేతులు శుభ్రతతో ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీఓ ప్రద్యుమ్న కుమార్ తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద మంగళ వారం గ్లోబల్ హ్యాండ్‌వాష్‌డేని పురస్కరించుకొని చేతులు శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం రామకృష్ణ, ఏపీఓ బుల్లియ్య, ఈఓఆర్డీ కొసనా సత్య నారాయణ, కార్యాలయ సిబ్బంది, వీఓఏలు ఉన్నారు.

అబ్దుల్ కలాం యువతకు ఆదర్శం

విశాలాంధ్ర - చీరాల : మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అబ్దుల్ కలమని ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శమని చీరాల శాఖ గ్రంథ పాలకురాలు ధనమ్మ అన్నారు. చీరాల శాఖ గ్రంథాలయంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ధనమ్మ మాట్లాడుతూ తన ప్రతిభతో భారతదేశం గర్వించదగ్గ స్థాయికి కలామ్ ఎదిగారని ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శమన్నారు. ఇస్రోలో పనిచేయడం తన జీవితంలో అతిపెద్ద విజయాల్లో ఒకటిగా కలామ్ పేర్కొన్నారన్నారు. భారతదేశం అనేక క్షిపణులను విజయవంతంగా ప్రయోగించడంలో కలాం విశేష కృషి చేశారని అందుకే ఆయనను మిస్సయిల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో హరిప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కలాం జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను మంగళవారం పిట్టలవానిపాలెం శాఖ గ్రంథాలయంలో గ్రంధాలయ అధికారి డాక్టర్ మోర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రంధాలయ అధికారి డాక్టర్ మోర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం అని ఆయన జీవన విధానం, అయన దర్శనికత ప్రజలకు స్ఫూర్తిదాయకమన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం ఒక రచయితగా, ఇంజనీరుగా, శాస్త్రవేత్తగా, రాజకీయ వేత్తగా, ప్రొఫెసర్‌గా దేశానికి చేసిన సేవలు భారతీయుల గుండెలలో నిలిచిపోతాయని కొనియాడారు. ఇంజనీరు దండు లక్ష్మీ నరసరాజు, పాల్గొన్నారు.

వామపక్షనేతలపై కేసు కొట్టివేత

విశాలాంధ్ర-మార్కాపురం : 2017లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన కేసులో సీపీఐ, సీపీఎం నాయకులపై బనాయించిన అక్రమ కేసును ఏడు సంవత్సరాలు విచారణ అనంతరం మంగళవారం మార్కాపురం సివిల్ జడ్జ్ విచారణ అనంతరం కేసును కొట్టివేశారు. ఈ కేసులో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి అందే నాసరయ్య, జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి ఎస్కే కాసీం, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చిత్తారి పెద్దన్న, అల్లూరయ్య, సీపీఎం పట్టణ కార్యదర్శి డి.సోమయ్య, సీఐటయూ జిల్లా అధ్యక్షులు డి కె ఎం,రఫీ, నాగయ్య, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ జవ్వాజి రాజు తదితరులు ఉన్నారు. ముద్దాయిల తరఫునసీనియర్ న్యాయవాదిజట్టిప్రోలుక్రిష్ణశాస్త్రి వాదించారు.

అబ్దుల్ కలాంకు ఘన నివాళులు

విశాలాంధ్ర - చీరాల : అట్టడుగు స్థాయి నుంచి అత్యున్నత స్థాయికి ఎదిగి ప్రతిభకు పేదరికం అడ్డు కాదని నిరూపించిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం అని నేతాజీ సేవా సమితి సభ్యులు పేర్కొన్నారు. భారత మాజీ రాష్ట్రపతి భారతరత్న దివంగత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 92వ జయంతి సందర్భంగా మంగళవారం చీరాల కస్తూరిబా బాలికోన్నత పాఠశాలలోని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతాజీ సేవా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ విద్యారంగంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చేసిన సేవలను పురస్క రించుకుని ప్రతి సంవత్సరం అక్టోబర్ 15న ప్రపంచ విద్యార్థుల దినోత్సవాన్ని జరుపుకోవడం గర్వ కారణం అన్నారు. భారతదేశం యొక్క క్షిపణి పితామహుడుగా పేరొంది భారతదేశం యొక్క 11వ రాష్ట్రపతి, రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థతో నలభై సంవత్సరాలకు పైగా గడిపిన మహనీయుడన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తవ్వా కృష్ణ మోహన్‌రావు, చుండూరి కృష్ణమూర్తి, పవని భానుచంద్ర మూర్తి, దాసరి ఇమ్మానుయేల్, కొత్త వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పర్చూరు వాగు ఉధృతికి నిలిచిన రాకపోకలు

విశాలాంధ్ర-యద్దనపూడి : బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు యద్దనపూడి మండలంలో పర్చూరు వాగు ఉధృతికి యద్దనపూడి-చిలుకూరివారిపాలెం మధ్య యద్దనపూడి-పోలూరు మధ్య రాకపోకలు స్తంభించినవి. ఆ గ్రామస్తులు గ్రామాలకే పరిమితమైనారు. ప్రతి ఏడాది వర్షాకాలంలో ఈ రెండు గ్రామా లకు రాకపోకలు అంతరాయం ఏర్పడుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రెండు గ్రామాల వద్ద పర్చూరు వాగుపై బ్రిడ్జిలు నిర్మిస్తే కానీ సమస్యకు పరిష్కారం కాదని ఆ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పంటలను పరిశీలించి తగిన సలహాలు ఇవ్వాలని కోరుతున్నారు.

పంటల సాగు వివరాలు రైతులు సరిచూసుకోవాలి

విశాలాంధ్ర - మార్టూరు : ఖరీఫ్ సీజన్లో పంటలు నమోదు చేసుకున్న రైతులు స్థానిక రైతు సేవా కేంద్రాలలో ప్రదర్శన నిమిత్తం ఉంచిన పట్టికల లో తమ వివరాలు సరి చూసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వి. కిరణ్ కుమార్ తెలిపారు. మండలంలోని వలపర్ల, కోనంకి గ్రామాలలో మంగళ వారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో స్థానిక రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సామాజిక తనిఖీ నిమిత్తం పంటల నమోదు వివరాలను స్థానిక రైతు సేవ కేంద్రాలలో ప్రదర్శిస్తున్న గడువు నేటితో ముగియనుందని సవరణలు గుర్తించిన రైతులు రైతు సేవ కేంద్రాల సిబ్బంది దృష్టికి తీసుకెళ్లి సరి చేయించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వలపర్ల గ్రామంలోని రైతులతో కలిసి వరి పంటలను పరిశీలించి అధిక వర్షపాతం వలన ఎదురయ్యే చీడ పీడలు నివారణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది హరి,నవీన్, పవిత్ర స్థానిక రైతులు పాల్గొన్నారు.

తుపానుతో రైతుల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - బల్లికురవ : తుఫాను కారణంగా పంటలు సాగు చేసిన రైతులు అప్రమత్తంగా ఉండాలని పొలాల్లో నీళ్లు నిలబడకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎస్విపి కుమారి రైతులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని అంబడిపూడి, వల్లాపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి కుమారి మాట్లాడుతూ తుఫాను కారణంగా వర్షాలు పడుతున్నందున రైతులు వారినాట్లు వర్షాల తగ్గిన తరువాత వేసుకోవాలని సూచించారు. వర్షాలు పూర్తిగా తగ్గిన తరువాత నేలలో తేమ ఎక్కువ ఉంటే ఎకరాకు 25 కిలోల యూరియా, 15 కిలోల పొటాష్ వేసుకోవాలన్నారు. సవరణల తరువాత తుది జాబితా 18న ప్రదర్శిస్తారని చెప్పారు. వరి పంట నేరుగా ఎద బెట్టడం వలన ఖర్చు తగ్గించు కోవచ్చని రైతులు ఆ దిశగా ప్రయత్నించాలని కోరారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా యూరియా,డిఏపి రైతులకు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. కార్యక్రమంలో మందలపు సుధాకర్, ఏఈఓ వంశీ,విఏఏ లు ప్రవీణ్,శ్రీకాంత్ రైతులు పాల్గొన్నారు.

ఉన్నత స్థానాలకు చేరాలంటే పేదరికం అడ్డు కాదు

విశాలాంధ్ర-చీరాల : జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే పేదరికం అడ్డుకాదని పేదరిక స్థాయి నుంచి దేశ అత్యున్నత స్థానానికి చేరిన అబ్దుల్ కలామ్ నేటి యువతకు ఆదర్శమని అబ్దుల్ కలామ్ సేవా సొసైటీ అధ్యక్షులు అబ్దుల్ సలాం అన్నారు. మంగళవారం చీరాల మజీద్ సెంటర్లో అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులార్పించి చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు ఫలహారాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సుపర్నెంట్ సుభాషిణి మాట్లాడుతూ అబ్దుల్ కలాం జీవితం నేటి యువతకు ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో అల్లుభక్షి, గౌస్,వదుద్,బాబు,సయ్యద్ బాబు,జలీల్ తదితరులు పాల్గొన్నారు.

క్షేత్ర సందర్శనలో వ్యవసాయ అధికారులు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం గవినివారిపాలెం, వాడరేవు గ్రామ పంచాయితీల పరిధిలో నిర్వహించారు. ఇందులో భాగంగా క్షేత్ర సందర్శన చేశారు. వర్షాలు కురుస్తున్న తరుణంలో వరి పంటను సందర్శించి రైతులకు సూచనలు అందించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఐ సుమతి మాట్లాడుతూ మండలంలో ఐదు సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందన్నారు. అధికంగా ఉన్ననీటిని పొలం నుండి డ్రైనేజ్ కాలువల ద్వారా తీసివేయాలన్నారు. తదుపరి 20 కేజీల యూరియా, 20 కిలోల పొటాషియం వేసుకోవాలన్నారు. ప్రస్తుత వర్షాలకు ఎటువంటి పంట నష్టం లేదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ, ప్రకృతి వ్యవసాయ శాఖల సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి

విశాలాంధ్ర - అద్దంకి : భారత మాజీ రాష్ట్రపతి భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలను మంగళవారం రోటరీ క్లబ్ ఆఫ్ సింగర్ కొండ ఆధ్వర్యంలో దర్శి రోడ్డు లోని ఎస్టీ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నీతి నిజాయితీలే ఆస్తులుగా మిగిల్చుకున్న మహోన్నత వ్యక్తి అబ్దుల్ కలాం అని అటువంటి వ్యక్తిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎస్టీ పేదలకు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు పి ఎ ఎస్ కోటేశ్వరరావు సౌజన్యంతో దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, పాల్గొన్నారు.

అడుగుకో గుంత..... ప్రయాణం చేసేదెలా

విశాలాంధ్ర-కొండపి : కొండపి మండలం లోని అనకర్లపూడి మద్దులూరు గ్రామాల మధ్య ఉన్న ఆర్ అండ్ బి రహదారి గోతుల మయంగా మారింది. ప్రధానంగా అనకర్లపూడి అనుకొని ఉన్న ముసి నది వద్ద నుండి ఒక కిలోమీటరు మేర మద్దులూరు గ్రామానికి ఇవతలి వైపుగా ఉన్న హై స్కూల్ వరకు ఆర్ అండ్ బి రహదారి అడుగుకో గుంత గా మారి వాహనదారులు ప్రయాణం చేయడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం నరకం అనుభవిస్తున్నారు. నూతన ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు పూర్తవుతున్న రోడ్డు మీద తట్ట మట్టి పడలేదు. ప్రధానంగా కొండపి నుండి మద్దులూరు మీదగా ఒంగోలు వైపు వెళ్లే వాహనాలు ప్రతిరోజు వందల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు, బస్సులు, లారీలు టిప్పర్లు, ట్రాక్టర్లు రాక పోకలు సాగిస్తున్నాయి. రోడ్డుమీద అడుగుకో గుంత ఉండటంతో తరచు వాహన ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఆర్ అండ్ బి ఏ ఈ లక్ష్మీ దీప్తిని వివరణ కోరగా రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు కాలేదని వర్షాలు ఏదోక విధంగా గోతులను పూడ్చించి ప్రజలు ఇక్కట్లు తొలగిస్తామని తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తహసీల్దార్ ఎస్సై ఉష కోటయ్య

విశాలాంధ్ర-పీసీపల్లి : తుఫాన్ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అధికంగా వర్షాలు కురుస్తున్నాయని ఈ నేపథ్యంలో మండలంలోని గ్రామాల ప్రజలు రైతులు కూలీలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ సీహెచ్ ఉష ఎస్సై జి కోటయ్య మండల ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. తుఫాను ప్రభావితం చూపే ప్రాంతాల్లో అందరిని ఇప్పటికే అప్రమత్తం చేశామన్నారు. వాగులు వంకలు పొంగే ప్రాంతాల వైపు వెళ్లొదని ప్రజలకు సూచించారు. వాహనదారులు రైతులు ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని తెలిపారు. వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ తెలియపరచాలని మండల ప్రజలను కోరారు.

తహసీల్దార్ కార్యాలయాన్ని ఆర్డీవో ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-పీసీపల్లి : పీసీపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, కంప్యూటర్లలో భూముల వివరాలను పరిశీలించారు. భూముల రీసర్వే ఎంతవరకు పూర్తయిందనే దానిపై తహసిల్దార్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం రికార్డులు భద్రపరిచిన రూమును స్వయంగా పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం తుఫాను ప్రభావంతో అధికంగా వర్షాలు కురుస్తున్నాయని ఈ నేపథ్యంలో మండలం లోని అన్నీ శాఖల అధికారులు తీర ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆర్డీవో అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఉష, డిప్యూటీ తాసిల్దార్, వీఆర్వోలు, అధికారులు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పల్లెల ప్రగతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-తాళ్లూరు : పల్లెల ప్రగతే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని మండల టిటిపి అధ్యక్షుడు బొమ్మి రెడ్డి ఓబులు రెడ్డి అన్నారు. మండలంలోని బెల్లంకొండ వారి పాలెం, దోసకాయల పాడు, లక్కవరం గ్రామాలలో మంగళవారం పల్లె పండుగ - ప్రగతి అండగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. టిడిపి నాయకులు మానం రమేష్, ఎంపీడీఓ సుందర రామయ్య, ఏపీఓ మురళి, ఆయా గ్రామాల నాయకులు, గ్రామకార్యదర్శులు పాల్గొన్నారు.

వ్యవసాయ అనుబంధ శాఖల పథకాలపై అవగాహన

విశాలాంధ్ర-తాళ్లూరు : వ్యవసాయ అనుబంధ శాఖల పథకాలపై మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు. శివరామపురం, మాధవరం గ్రామాలలో వ్యవసాయాధికారి ప్రసాద రావు మాట్లాడుతూ ధృవీకరించిన సంస్థల నుండి ఆరోగ్య కరమైన, తెగుళ్లను తట్టుకునే విత్తనాలను ఎంపిక చేసుకుని వేసుకోవాలని, సాంద్రతకు తగ్గట్టుగా మొక్కలు నాటు కోవాలని కోరారు. వీఏఏ లు ఎం ఆంజనేయులు, రాజశేఖర్ రెడ్డి, సుధీర్, అనూషలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

భావితరాలకు మార్గదర్శి అబ్దుల్ కలాం

విశాలాంధ్ర-పామూరు : భారతజాతి గర్వించ దగ్గ గొప్ప మేధావి, క్షిపణి పితామహుడు, భావితరాలకు మార్గదర్శి, భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తి దేశానికే ఆదర్శమని వివేక, ఓమిగా విద్యాసంస్థల కరస్పాం డెంట్ కల్లూరి రోమిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక వైసీపీ కార్యాల యంలో ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్, పట్టణ వైసిపి అధ్యక్షులు షైక్ చాంద్ బాషా, మండల బూతు కమిటీ అధ్యక్షులు గట్లా విజయభాస్కర్ రెడ్డి, షైక్ కాలేషా కుందురు మాల్యాద్రి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

17న ఉచిత కీళ్ల మార్పిడి

వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పామూరు : ఈ నెల 17, 18 తేదీన జనని చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కనిగిరిలోని అమరావతి గ్రౌండ్‌లో నిర్వహించు కీళ్ల మార్పిడి వైద్య శిబిరంను పార్టీలకు అతీతంగా మండల ప్రజల సద్విని యోగించుకోవాలని టీడీపీ నేతలు యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు కోరారు. దీర్ఘకాలికముగా మోకాళ్ల నొప్పులతో బాధపడే వారికి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఈ నెల 17వ తేదీన కల్పిస్తున్న అవకాశం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. 2008 నుండి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి వృద్ధులు వేలాది మందికి కంటి ఆపరేషను లు ఉచితంగా చేయించి వెలుగులు నింపారు. 18న అమరావతి గ్రౌండ్ లో జరుగు నేత్ర వైద్య శిబిరంను సద్వినియోగించు కోవలసినదిగా బొల్లా నరసింహారావు, యారవ శ్రీనివాసులు కోరుచున్నారు.

వాగులు పొంగే సమయంలో ఎవరు దిగరాదు

విశాలాంధ్ర-ముండ్లమూరు : బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి నేపథ్యంలో ప్రజలు, వ్యవసాయ రైతులు, వాహన దారులు అప్రమత్తంగా ఉండి వాగులలోకి ఎవరు దిగరాదని తహసిల్దార్ ఎల్ లక్ష్మీ నారాయణ, ఎస్ఐ వై నాగరాజు సూచించారు. మంగళవారం మండలం లోని వేంపాడు, మారెళ్ళ, పూరి మెట్ల, జమ్ములమడక గ్రామాల వద్ద గల వాగులను పరిశీలించారు. మారెళ్ళ గ్రామ సమీపంలోని ఈదరవాగు ,జమ్మల మడక,పూరి మెట్ల మధ్య గల వాగు ప్రవాహం ఎక్కువగా ఉన్నందున ఎవరు కూడా వాగులోకి దిగకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయా గ్రామాల వాగులు వద్ద రెవిన్యూ అధికారులు ఉన్నారని, అత్యవసర సమయాల్లో అధికారులకు తెలియజేస్తే సహాయ చర్యలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో బి గురవయ్య, డి నాసర్ మస్తా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పంటలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్: గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వలన ఖరీఫ్ సాగు చేసిన పంటలు దెబ్బతినకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ఎస్ శ్రీనివాస రావు కోరారు. జిల్లాలో వరి, మొక్కజొన్న, కంది, మిరప, ప్రత్తి, సజ్జతో పాటు ఇతర పంటలలో నీరు నిల్వ ఉండకుండా బయటకు పంపి పాటించాల్సిన జాగత్తల గురించి వివరించారు.

శ్రీ అంకాల పరమేశ్వరి ఆలయంలో హుండీ చోరీ

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని ఈ ఎన్ ఎస్ పి అగ్రహార గ్రామంలో ఉన్న శ్రీ అంకాల పరమేశ్వరి ఆలయంలో హుండి చోరి జరిగింది. ఆలయములో ఉన్న హుండీని గుర్తు తెలియని వ్యక్తులు సోమ వారం రాత్రి దొంగిలించారు. మంగళవారం ఉదయం గ్రామస్తులు దేవాలయం వద్దకు వచ్చి విషయాన్ని గమనించగా హుండీ దొంగిలించబడిందిగా గుర్తించారు. దీంతో గ్రామస్తులు దేవాలయం పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వీరాయపాలెం వెళ్లే దారిలో గల స్మశానం వద్ద ఉండిని పగలగొట్టి ఉన్న ఉండేది గుర్తించారు. ఇందులో సుమారు 60 వేల రూపాయలు సొమ్ము ఉన్నట్లుగా పెద్దలు తెలిపారు.

సైడ్ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-మద్దిపాడు : మండల కేంద్రమైన మద్దిపాడు ఎస్సీ కాలనీలో 25 లక్షల నిధులతో సైడ్ కాలువల నిర్మాణ పనులకు మంగళవారం తెలుగుదేశం పార్టీ నాయకులు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చేరెడ్డి నర్సారెడ్డి వివిధ శాఖల అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పాలన చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జగదీష్,తాసిల్దార్ జ్వాలా నరసింహారావు, ఏఇ.పి.ఆర్ జాలయ్య,మాజీ జెడ్పిటిసి సభ్యులు తూల్లూరి నరసింహారావు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి టిడిపి సీనియర్ నాయకులు రేగుల వీరనారాయణ, జిల్లా జర్నలిస్టు ఫోరమ్ అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గురిజాల పోలయ్య,ఆర్ ఐ రమణ, సర్పంచ్ భాస్కర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావు, వీఆర్వో బడే సాహెబ్,కరెంట్ డిపార్ట్మెంట్ సిబ్బంది గురిజాల జార్జి, టిడిపి సీనియర్ నాయకులు సారెడ్డి యోగిరెడ్డి, సారెడ్డి పుల్లారెడ్డి,టిడిపి ఎస్సీ విభాగము నాయకులు కొండ్రు హోసన్, డ్వాక్రా గ్రూప్ మహిళలు పాల్గొన్నారు.

శనగ విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-కొండపి : ప్రభుత్వం రైతులకు రబీ సీజన్‌లో సెనగ పంట వేసుకో వడానికి 20 శాతం సబ్సిడీ మీద విత్తనాలు అందిస్తుందని మండల వ్యవసాయ శాఖ అధికారి డి విజయ కుమార్ తెలిపారు. మండలంలోని పెరిదేపి ముప్పరాజు పాలెం గ్రామాల్లో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో మంగళవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏవో డి విజయకుమార్ మాట్లాడారు. క్వింటా తెల్ల సెనగలు 12,100 రూపాయల ధర కాగా సబ్సిడీ 3025 రూపాయలు పోను రైతు 9075 చెల్లిస్తే సరిపోతుందని తెలిపారు. అదేవిధంగా ఎర్ర శనగలు క్వింటా 9,400 కాగా సబ్సిడీ 2350 పోను క్వింటాకు రైతు 7050 చెల్లించి సెనగ విత్తనాలు పొందవచ్చని తెలిపారు. అదేవిధంగా ఉరకవేసిన మిరప పంట పొలాల్లో మొక్కలు వెంటనే తేరుకోవటానికి లీటరు నీటికి 10 గ్రాముల యూరియా 10 గ్రాముల పంచదార కలిపిన ద్రావణాన్ని వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు ఒక ఎకరాకు పిచికారి చేసుకోవాలన్నారు. వ్యవసాయ సహాయకులు కే శ్రీకాంత్, ఎస్కే మహేష్, టి వెంకటనారాయణ, ఏ ఈ ఓ తేజస్విని, రైతులు పాల్గొన్నారు.

తాళ్లూరు మండలంలో పొంగిన వాగులు

విశాలాంధ్ర-తాళ్లూరు : భారీ వర్షాలకు మండలంలో మంగళవారం 72.2 మి. మీల వర్షపాతం నమోదు అయినది. ఉదయం నుంచి వర్షం కురిసి మధ్యాహ్న సమయంలో, సాయంత్రం కొంత మేర తెరప ఇవ్వటంతో ప్రజలు, రైతులు తమ పనులలో నిమగ్నమైనారు. మండలంలో ప్రధాన వాగులు దోర్నపు వాగు, చిలకలేరులో పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రధాన రహదారి తాళ్లూరు, ముండ్లమూరు ఆర్ అండ్ బిరోడ్‌లో దోర్నపు వాగు పొంగటంతో రాక పోకలు నిలచిపోయాయి. తహసీల్దార్ నాగలక్ష్మి, తన సిబ్బందితో కలసి వాగు ప్రవాహాన్ని పరిశీలించారు. ఎస్సై మల్లిఖార్జునరావు వాగుకు ఇరు వైపుల మొకులు కట్టి రాక పోకలను నిషేధించారు.

కలాం జీవితం అందరికీ ఆదర్శనీయం

విశాలాంధ్ర-మార్కాపురం : భారత రత్న,మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా దివంగత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి సయ్యద్ జావీద్ అన్వర్ మంగళవారం న ఒక ప్రకటనలో ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత సయ్యద్ జావీద్ అన్వర్ మాట్లాడుతూ దేశ రక్షణ వ్యవస్థకు అను శక్తిని జోడించిన మిస్సైల్ మ్యాన్ ఏపీజే అబ్దుల్ కలాం అని కొనియాడారు. భారతదేశానికి రాష్ట్రపతిగా తన సేవలు అందించారని తెలిపారు. పేపర్ బాయ్ గా పని చేస్తూ ఏరో స్పేస్ ఇంజనీరింగ్ పూర్తి చేశారని, క్షిపణి శాస్త్ర విజ్ఞాన రంగంలో చిరస్మరణీయ సేవలు అందించారని తెలిపారు. ఆయన జీవితంలో సాధించిన ఘనత అందరికీ ఆదర్శనీయమని తెలిపారు. నేటితరం యువత ఏపీజే అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకొని మంచి నడవడికతో జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.

రాష్ట్ర త్రిదళ మాజీ సైనికులు వరద బాధితులకు విరాళం

- సీఎంకు చెక్ అందజేసిన సంఘ నేతలు

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : వరద బాధితులకు సహాయార్థం ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్‌కు రాష్ట్ర త్రిదళ మాజీ సైనికులు ప్రధాన కార్యదర్శి రెడ్డి శ్రీనివాస వరప్రసాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకు చెక్‌ను అందజేశారు. దేశ సేవలందించిన మాజీ సైనికులు వరద బాధితులకు సహాయార్థనిమిత్తమై తమ వంతు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్‌కు రూ.2.59 లక్షల డిమాండ్ డ్రాఫ్ట్ నుఅందజేసినట్లు వరప్రసాద్ తెలిపారు. రాష్ట్రం లో మాజీ సైనికుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి మాజీ సైనికుల గుండెల్లో నిలిచిపోయారని సిఎంకి మాజీ సైనికుల తరుపున ధన్యవాదాలు తెలిపారు. మాజీ సైనికుల సమస్యలు సంక్షేమ వివరాలు చర్చించి వినతిపత్రం ముఖ్యమంత్రికి అందజేసినట్లు తెలిపారు. బాపట్ల మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మాణిక్యరావు, ముఖ్య కార్యదర్శి షేక్ కాలేషా, అడ్మిన్ రెడ్డి ప్రశాంత్ కుమార్, సంయుక్త కార్యదర్శి ఏస్దాని, కోశాధికారి వంశీ కృష్ణ, టీడీపీ గల్ఫ్ కంట్రీస్ కోఆర్డినేటర్ వెంకట అప్పారావు, సభ్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటా...

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్

విశాలాంధ్ర-రేపల్లె : మనమంతా ఒక కుటుంబ సభ్యుల మని ఎల్లప్పుడూ మీకు నేను అండగా ఉంటానని ప్రతి కార్యకర్తకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ టిడిపి కార్యకర్త లకు భరోసా ఇచ్చారు. మంగళవారం సాయ ంత్రం రేపల్లె పట్టణంలోని మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ హాలులో రేపలె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం రేపల్లె శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రి సత్య ప్రసాద్ అనగాని అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు, నాయకులకు టిడిపిలో సముచిత స్థానం ఉంటుందని అధైర్యపడవద్దని ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇటీవల మారిన రాజకీయ పరిణామాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో వైసీపీకి రాజీనామా చేసిన మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు పార్టీలో చేరారని, ఈ సందర్భంగా మంత్రి సమావేశంలో ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు గురించి కార్యకర్తలు నాయకులు ఇటీవల వందరోజుల పాలనలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయుటం పట్ల మంత్రి ప్రతి ఒక్కరిని అభినందించారు. ప్రస్తుతం ఈ నెల 14 నుండి20 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో జరుగుతున్న పల్లె పండుగ కార్యక్రమం విజయవంతం అయ్యేవిధంగా టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు కార్యక్రమాలను జయప్రదం చేయాలని ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్నసంక్షేమఅభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి కూటమి ప్రభుత్వానికి మద్దతుగా ప్రతికార్యకర్త నాయకులు ఉండాలన్నారు. కార్యక్రమంలో రేపల్లె నియోజకవర్గంలోని గ్రామ, మండల, పట్టణ, టిడిపిక్లస్టర్,బూత్ఇన్చార్జిలు, కన్వీనర్లు, మున్సిపల్ వార్డుల అధ్యక్షులు, కార్యదర్శులు, నియోజవర్గ, రాష్ట్రస్థాయి టిడిపి నాయకులు, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు.

తహసీల్దార్ కమీషనర్‌కు మొక్కలు అందజేత

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన షేక్ సలీమా, మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన రాఘునాథ్‌రెడ్డిని బాపట్ల టీడీపీ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలను అందజేశారు. వీరిలో టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు కాగిత నాగ భూషణ కుమారి, పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి ఆదే వంశీ, టిడిపి పట్టణ ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్, 33 వ వార్డు టిడిపి ప్రెసిడెంట్ బనంపూడి షాలెం రాజు, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు దారా అశోక్, మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బదుగు యోహాను, మార్పు ఆనంద్, బాజి, పాముల వరదానం తదితరులున్నారు.

గ్రామ స్వరాజ్యం దిశగా ప్రభుత్వ పాలన

- రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

విశాలాంధ్ర - రేపల్లె : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యం, గ్రామ స్వరాజ్యం దిశగా ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఏపీ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల్లో భాగంగా రేపల్లె మండలం వేజెళ్లలంక, బేతపూడి గ్రామాలలో సీసీరోడ్లు, బోర్లు వంటి తదితర అభివృద్ధి పనులకు మంత్రి సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కలిసి మంగళవారం భూమి పూజ చేశారు. తదుపరి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వంతో మారుమూల ప్రాంతాలు సైతం స్థాయిలో అభివృద్ధిలోకి రానున్నాయని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి చెప్పారు. పల్లెలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుంద న్నారు. కుంటుపడిన వ్యవస్థలన్ని అభివృద్ధిలోకి వస్తాయన్నారు. గ్రామాలలో సమస్యలన్నీ పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రామాల అభివృద్ధికి రూ.4,500 కోట్లు నిధులు వెచ్చించి 30 వేల పనులు ప్రభుత్వం చేపడుతుందన్నారు. సంక్రాంతి నాటికి పనులన్నీ పూర్తి చేయాలని లక్ష్యంతో ప్రణాళికలు రచించినట్లు వివరించారు. సర్పంచ్ లకు ఆత్మగౌరవం కల్పించాలని 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.1,900 కోట్ల నిధులను గ్రామాలకు కేటాయించినట్లు చెప్పారు. రేపల్లె నియోజకవర్గంలో 73 పనులు మొదటి విడతగా ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ప్రజలంతా కలిసికట్టుగా పనిచేస్తే గ్రామ స్వరాజ్యం, పరిపాలన సులువుతోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు కార్యరూపం దాలుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నార న్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయని స్తున్నదన్నారు. ఇంటింటా పండుగ జరగాలని గ్రామాల అభ్యున్నతికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజలకు మేలు చేయాలనే దృక్పథంతో ప్రజా ప్రతినిధులు, నాయకులు పనిచేస్తున్నారని తెలిపారు. నిజాంపట్నం కల్వర్లు దెబ్బతినడంతో మైనింగ్ నిధులతో నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. 20వ తేదీ వరకు గ్రామాలలో పండుగ వాతావరణం కల్పించడానికి పంచాయతీ వారోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తున్నదన్నారు. కార్యక్రమంలో డ్వామా పిడి విజయలక్ష్మి, పి ఆర్ ఎస్ఈ హరే రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అబ్దుల్ కలాం

- ఎంపీ తన్నెటి కృష్ణప్రసాద్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నేటి యువత జీవి తానికి ఆదర్శమని ఎంపీ తన్నెటి కృష్ణప్రసాద్ తెలిపారు. ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బాపట్ల పట్టణంలోని త్రవ్వ కాలువ వద్ద, కర్లపాలెం మండలంలోని ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కలలంటే నీకు నిద్రలో వచ్చేవి కావు నిన్ను నిద్ర పోనివ్వ కుండా చేసేవి అని స్ఫూర్తిని నింపారన్నారు. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆ మహాత్మునికి యావత్ భారత దేశం ఘన నివాళులర్పిస్తుందన్నారు. ఒక శాస్త్రవేత్తగా భారత దేశంలో అబ్దుల్ కలాం సేవలు మరువ లేనివని యువతకు ఆదర్శప్రాయులు అన్నారు. మహనీయుని అబ్దుల్ కలాం చేసిన సేవలను గురించి మరోసారి యావత్ భారతం గుర్తు చేసుకుంటుందన్నారు. కలలను సాకారం చేసు కోమంటూ విద్యార్థి లోకాన్ని తట్టిలేపిన మహనీయులు అబ్దుల్ కలాం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్ ఇ హరే రామకృష్ణ , పీడీ డ్వామా విజయలక్ష్మి , తహసీల్దార్ సుందరమ్మ , ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ కర్లపాలెం పిట్ల వేణుగోపాలరెడ్డి, మాజీ జడ్పీటీసీ గుంపుల కన్నయ్య, కర్లపాలెం మండల వైస్ ప్రెసిడెంట్ పఠాన్ ఖాన్, అబ్దుల్ కలాం ఫౌండేషన్ చైర్మన్ పఠాన్ రాజేష్, మంతెన హరి జితేంద్ర వర్మ, నక్క ప్రకాష్ రావు, గవిని ప్రసాద్, కె. ఏడుకొండలు, తెలుగుదేశం, జనసేన బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

18న ఎస్వీఆర్ఎం కళాశాలలో జాబ్ మేళా

విశాలాంధ్ర - నగరం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నగరం ఎస్వీఆర్ఎం కళాశాల వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీ శుక్ర వారం ఉదయం 9 గంటల నుండి కళాశాల నందు జాబ్ మేళా నిర్వహిస్తు న్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి పి.ప్రణయ్, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ మేళాకు టాటా క్యాపిటల్, అరబిందో ఫార్మసి, మాస్టర్ మైండ్స్, ఏయు ఫైనాన్స్ బ్యాంక్ కంపనిల ప్రతినిధులు హాజరవు తారని తెలిపారు. ఆయా కంపెనీల్లో 150కి పైగా ఖాళీలు ఉన్నాయని తెలి పారు. జీతం, వారి విద్యార్హత లను బట్టి సుమారు రూ. 10 నుండి 20 వేలు రూపాయల వరకు జీతం ఉంటుందని తెలిపారు.ఈ జాబ్ మేళాలో పాల్గొనే అభ్యర్థులు తమ ఎస్ఎస్సీ, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, ఎంబీఏ, పీజీ విభాగాలకు చెందిన, 18-32 సంవత్సరాల వయసు గల నిరుద్యోగ యువతీ యువకులు తమ బయోడేటా, రెస్యూమ్, ఎద్యుకేషన్ సర్టిఫికెట్స్ జిరాక్స్, ఆధార్ నకలు, పాస్‌పోర్ట్ ఫోటోలతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు. ముందుగా అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వెబ్ పోర్టల్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ సిహెచ్.రవి కుమార్ సెల్ : 93474 68946 కు లేదా టోల్ ఫ్రీ నెం 9988853335 కు సంప్రదించాలని వారు సూచించారు. నిరుద్యోగ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలి

విశాలాంధ్ర-బల్లికురవ : రాష్ట్ర ప్రజలంతా దుర్గా మాత ఆశీస్సులతో పాడి పంటలతో సుఖశాంతులతో ఉండాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వేమవరం గ్రామంలో గత కొన్ని రోజుల నుంచి విశేష పూజలందు కుంటున్న శ్రీ దుర్గామాత ఉత్సవాలకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలు బురదమయం

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలోని 18 వ వార్డు అరుంధతి నగర్‌లో నూతనంగా నిర్మించిన జగనన్న కాలనీలో రహదారులు బురదమయంగా తయారయ్యాయి. దీంతో కాలనీలోని నిర్వాసి తులు రాకపోకలకు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో నిర్మించిన ఈ కాలనీలో మౌలిక వసతులు సక్రమంగా లేకపోవడంతో కాలనీవాసులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 18 వ వార్డులో జగనన్న కాలనీలో 60 ఎకరాలు విస్తీర్ణంలో 2134 గృహాలుమంజూరు కాగా వాటిలో 1100 ఇల్లుపూర్తయ్యాయి. మిగతావి బేస్‌మెంట్ లెవెల్లో నిర్మాణ పనులు జరుగుతున్నాయి. నిర్మించిన గృహాల్లో లబ్ధిదారులుఇప్పటికే గృహాల్లో నివాసం ఉంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రోడ్లన్నీ జలమయంగా మారాయి. డ్రైనేజీలు లేకపోవడంతో రోడ్లపైనే నీరు నిలవడంతో రాకపోకలకు తీవ్ర ఆటంకంగా ఉందని వారు వాపోతున్నారు. గృహాల చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగి ఇటీవల కురిసిన వర్షానికి కాలనీ చుట్టూ నిలిచిన నీరు బయటకు పోయే మార్గం లేక గృహాల చుట్టూనే నిలిచి ఉన్నాయి. దీనికి తోడు దోమలు విపరీతంగా పెరిగిపోయి. అంటు వ్యాధులు బారినపడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. రహదారులన్నీ భారీస్థాయిలో గుంతలు ఏర్పడి రాకపోకలకు తీవ్ర ఆటంకంగా మారాయి. చిన్నపాటివర్షం పడిన రహదారుల వెంట ప్రయాణించాలంటే నానా ఇబ్బందులు పడాల్సి వస్తుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాల్లో జగనన్న కాలనీ ఏర్పాటు చేయడంతో ఈ పరిస్థితి నెలకొందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం కాలనీలోని ప్రజలసమస్యలను పరిష్కరించి మౌలికవసతులు కల్పించాలని రహదారులను అభివృద్ధిచేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.